LVPEI
So that all may see

# వార్తలు@
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఏప్రిల్ 2019

## కార్యక్రమాలు & వార్తలు





భారతదేశంలో పునరుద్ధరించలేని అంధత్వానికి నిర్ధారణ చేయబడని గ్లకోమా ముఖ్య కారణం. అంచనాలప్రకారం 2020 సంవత్సరంవరకూ దీనివలన దాదాపు 80 మిలియన్ల ప్రజలు ప్రభావితమవుతారు. ప్రజల అవగాహనను పెంచేందుకు ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటా మార్చి 10–16 తేదీలమధ్య గ్లకోమా అవగాహనా వారాన్ని పాటించారు. కార్యక్రమాలలో అవగాహనా నడకలు, రోగి–పారస్పరిక ఫోరంలు, శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాపులు, ప్రసంగాలు మరియు పరీక్షా కార్యక్రమాలు భాగంగా ఉన్నాయి.



మే 19వ తేదీన నిర్వహించబోయే ఎల్విపిఇఐ వైటథాన్ పరుగుకు వివిఎస్ లక్ష్మణ్ అధికారిక బ్రాండ్ ఎంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. పిల్లలలో ప్రాణహాని కలిగించే కంటి కాన్సర్ రెటినోబ్లాస్టోమాలో సాధారణ లక్షణమైన తెల్లని ప్రతిబింబంపట్ల అవగాహనను పెంచడానికే ఈ కార్యక్రమం. దీనిద్వారా సేకరించిన నిధులు పేదపిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికి వినియోగించబడతాయి.




ఉత్తమ కంటి సంరక్షణా అభ్యాసాలపట్ల అవగాహనను పెంచడానికి ఎల్విపిఇఐ చేస్తున్న నిరంతర కృషికి అనుగుణంగా విజన్ సెంటర్ టెక్నీషియన్లు మరియు కోఆర్డినేటర్లు ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కమ్యూనిటీ స్థాయిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు;

పిల్లలకు వార్షిక కంటిపరీక్షలు చేయడం గురించి తల్లిదండ్రులను మరియు ఆశా సిబ్బందిని చైతన్యవంతం చేయడానికి పల్స్ పోలియో క్యాంపులు, పిల్లలకు ప్రాథమిక టార్చి లైట్ పరీక్షకూడా చేయబడింది.



నేత్ర సంరక్షణ పంపిణీకి సంస్థ పిరమిడ్ నమూనాగురించి మరింతగా తెలుసుకోవడానికి వివిధ అభివృద్ధిచెందుతున్న దేశాలనుంచి 30 మంది ప్రతినిధులతో ఒక బృందం ఎల్విపిఇఐ హైదరాబాదును సందర్శించింది.

ప్రముఖ సందర్శకులు: శోభా బొఘాని, యూనివర్సిటీ ఆఫ్ రోచెస్టర్, న్యూయార్క్; సిబిఎంనుంచి డేవిడ్ బ్రౌన్, కారీ అన్సర్ మరియు నాగరత్న ఎస్; వాధ్వానీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ నుంచి ఒక బృందం.

## ప్రారంభోత్సవాలు



ఎల్విపిఇఐ దృష్టి కేంద్ర వ్యవస్థలో ప్రస్తుతం 180 కేంద్రాలున్నాయి. అందులో కొన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. వీటికి సరికొత్తగా జోడించబడినది ఒడిషా కియోంఝర్ జిల్లాలోని హరిచందనపూర్‌లో దృష్టి కేంద్రం. కేంద్రానికి ఆర్థిక మద్ధతును ప్రొఫెసర్ రామకృష్ణ రామస్వామి అందించగా, ఉచితంగా ప్రాంగణాన్ని లక్ష్మి పూజా కమిటీ అందజేసింది.

## గౌరవాలు & పురస్కారాలు

జావేద్ అలీ జర్మనీలోని ఫ్రెడ్రిచ్ అలెగ్జాండర్ యూనివర్సిటీ ఎర్లాంగెన్–నర్న్‌బెర్గ్‌లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు.

ఆప్టిమెట్రిస్ట్ రీనా దురై శంకర నేత్రాలయ నిర్వహించిన 18వ ఈ వైథిలింగం స్మారక వైజ్ఞానిక సదస్సులో ఉత్తమ పేపర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

సుభద్రా జలాలీ ఎయిమ్స్‌లో 52వ ఆర్‌పీ సెంటర్ ఫౌండేషన్ డేలో ప్రొఫెసర్ హెచ్ కె తివారి స్మారక ఉపన్యాసాన్ని వెలువరించారు.

ఎల్విపిఇఐలో పీహెచ్ డీ విద్యార్థులు సతీష్ పట్నాయక్ బగ్గం, ముఖేష్ దమల, రంజిత్ కొండూరి మరియు అభినవ్ రెడ్డి కెథిరిలకు బ్రిటిష్ కొలంబియా వాంకోవర్‌లో అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ (ఆర్వో) సమావేశంలో పాల్గొనడానికి ట్రావెల్ గ్రాంట్లను ప్రదానం చేసారు.

శాన్ ఫ్రాన్సిస్కో స్థావరంగా ఉన్న 'ది లైట్ హౌజ్ ఫర్ ది బ్లైండ్ అండ్ విజువల్లీ ఇంపెయిర్డ్' చే '2018 హోల్మన్ ప్రైజ్ ఫైనలిస్ట్' జాబితాలో సందీప్ కె చేర్చబడ్డారు. అదనంగా, ఈ సంవత్సరం జూలైలో అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ ది బ్లైండ్ సమ్మేళనంలో తన కృషిని ప్రదర్శించడానికి కూడా ఆయన ఆహ్వానించబడ్డారు.

34వ ఏషియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీ (ఎపిఎవో) కాంగ్రెస్‌లో:

తారాప్రసాద్ దాస్: 2019–2021 కాలానికి ఎపిఎవో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

తర్జనీ దవే: అత్యంత ప్రసిద్ధ విడియో పురస్కారాన్ని అందుకున్నారు.

వివేక్ దవే: (ఎ) అఛీవ్‌మెంట్ పురస్కారం (బి) అత్యుత్తమ వైజ్ఞానిక పేపర్ పురస్కారం (సి) ప్రొఫెసర్ యసువో తానో ట్రావెల్ గ్రాంట్ అందుకున్నారు.

తెలంగాణా ప్రభుత్వ ఉద్యాన విభాగం నిర్వహించిన 5వ ఉద్యానోత్సవంలో ఎల్విపిఇఐ 6 బహుమతులను గెలుచుకున్నారు:

మొదటి స్థానం: సంస్థ హైదరాబాద్ ప్రాంగణం (బంజారాహిల్స్), కిస్మత్‌పూర్ మరియు కొత్తూర్ (రంగారెడ్డి జిల్లా) లోని ద్వితీయ శ్రేణి కేంద్రం ప్రాంగణాలు మొదటి స్థానాలను గెలుచుకున్నారు.

రోలింగ్ కప్: సంస్థ హైదరాబాద్ ప్రాంగణం మరియు కొత్తూర్ ద్వితీయ శ్రేణి కేంద్రం చెరొక రోలింగ్ కప్ గెలుచుకున్నారు.



## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



కంటినరం సమస్యలున్న రోగుల మూల్యాంకనం సంబంధించిన విషయాలపై ఆప్టిక్ డిస్క్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఇది కంటినరం మూల్యాంకనకు అవసరమైన వైద్య నైపుణ్యాలు, గ్లకోమా మరియు న్యూరో-ఆప్తల్మాలజీలో దృష్టి క్షేత్రాల వివరణ, సముచిత సహసంబంధం మరియు సాధారణ దృశ్యవివరణలు మరియు ఆవిర్భవిస్తున్న ఆక్యులర్ ఇమేజింగ్ వోసిటి సాంకేతిక పరిజ్ఞానాల ఉపయోగాలపై దృష్టి సారించింది.



ఆప్టిక్ అట్రోఫీ, స్కెమిక్ ఆప్టిక్ న్యూరోపతి మరియు డబల్ విజన్ రంగాలలో ఆప్తల్మాలజీ ఫెల్లోల సామర్థ్యాలను మెరుగుపరచడానికి న్యూరో-ఆప్తల్మాలజీలో 15వ ఎగ్జిట్ కాంపిటెన్సీ ఎల్విపిఇఐ విశాఖపట్టణంలో నిర్వహించబడింది.

బిడ్డ ఎదుగుదలలో వివిధ దశలు మరియు అభివృద్ధి జాప్యాలగురించి తల్లిదండ్రులలో అవగాహన కల్పించడానికి ఎల్విపిఇఐ భుబనేశ్వర్‌లో ఒక వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఇది ఒక వైకల్యం లేదా బహుళ వైకల్యాలున్న, 6 సంవత్సరాల వయోవర్గంలోని పిల్లలపై దృష్టినుంచింది.

ఎల్విపిఇఐ అంతర్గత బృంద సభ్యుల సామర్థ్యాలను మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి:



- రోగి సంరక్షణా కౌన్సిలర్లు, సూపర్‌వైజర్లు మరియు అడ్మినిస్ట్రేటర్లకు సమర్థవంతమైన రోగి భావప్రసారణపై నిరంతర వృత్తి నైపుణ్య అభివృద్ధి సెషన్లు నిర్వహించారు.



- ద్వితీయ శ్రేణి కేంద్రాల నర్సులు మరియు ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లకు సాంకేతిక నైపుణ్యాలపై ఇదే విధమైన సెషన్ నిర్వహించబడింది.



- విజన్ సెంటర్లలోని ఆప్టికల్స్ బృందానికి ప్రోగ్రెసివ్ లెన్సుల అమరిక మరియు లెన్స్ ఎడ్జింగ్ మెషిన్ నిర్వహణలో శిక్షణ ఇవ్వబడింది.

## వార్షికోత్సవాలు

### ద్వితీయ శ్రేణి కేంద్రాలు

మదనపల్లి ఐ సెంటర్, మదనపల్లి, ఆంధ్రప్రదేశ్ – 12వ వార్షికోత్సవం

బిజయానంద పట్నాయక్ ఐ సెంటర్, కియోంఝర్, ఒడిషా – 1వ వార్షికోత్సవం

### దృష్టి కేంద్రాలు

రాంనగర్, హైదరాబాద్, తెలంగాణా – 27వ వార్షికోత్సవం

అచ్చంపేట, నాగర్‌కర్నూల్, తూడుకుర్తి – 15వ వార్షికోత్సవం

వేటపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 12వ వార్షికోత్సవం

పెదనందిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 12వ వార్షికోత్సవం

కురిచేడు, పొదిలి, కుంబం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 11వ వార్షికోత్సవం

కొండేపి, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 10వ వార్షికోత్సవం

మణుగూరు, అశ్వాపురం, దమ్మపేటం, ఖమ్మం జిల్లా, తెలంగాణా – 8వ వార్షికోత్సవం

అమర్తలూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 7వ వార్షికోత్సవం

భట్టిప్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 7వ వార్షికోత్సవం

సంతబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 6వ వార్షికోత్సవం

తోటపల్లి, విస్సన్నపేట, ముప్వ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 5వ వార్షికోత్సవం

ఆనందాపురం, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 4వ వార్షికోత్సవం

పొదకలూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 4వ వార్షికోత్సవం

సుజాతానగర్, ఖమ్మం జిల్లా, తెలంగాణా – 3వ వార్షికోత్సవం

చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 3వ వార్షికోత్సవం

అల్లూరు, వెంకటగిరి, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 2వ వార్షికోత్సవం

పీలేరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 1వ వార్షికోత్సవం

షబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా – 1వ వార్షికోత్సవం


ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org